క్లుప్తంగా

ధాన్యం నిల్వలపై జాగ్రత్తలు తీసుకోవాలి



వాలుతిమ్మాపురం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఓ సంజయ్

పెద్దాపురం: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతాంగం ధాన్యం నిల్వలపై జాగ్రత్తలు పాటించాలని పెద్దాపురం మండల వ్యవసాయ శాఖాధికారి కె.సంజయ్‌కుమార్ అన్నారు. వాలుతిమ్మాపురం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ సంజయ్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి అన్నపూర్ణ, ఏఈఓ రాగ ప్రవంతి వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ సహాయకులు మల్లిక, అక్షయ, రైతులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పరాక్ పరీక్షలు



మున్సిపల్ హైస్కూల్‌లో పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన ఎంఈఓ శివరామకృష్ణయ్య

సామర్లకోట: రాష్ట్రీయ సర్వేక్షన్ వారిచే జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న నాస్ పరీక్షలో భాగంగా మండల పరిధిలో ఏర్పాటు చేసిన ఆరు కేంద్రాలలోను పరీక్ష ప్రశాంతంగా జరిగాయి. విద్యార్థుల సామర్థ్యాన్ని గుర్తించడానికి మూడు, ఆరు, తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించారు. ఆయా విద్యార్థుల పరీక్షకు సంబంధించి ముందు తరగతిలోని సిలబస్‌పై ప్రశ్నలు ఇచ్చారు. ఈ పరీక్షా కేంద్రాలను ఎంఈఓలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య పర్యవేక్షించారు. హైస్కూల్ హెచ్‌ఎంలు యు.సత్యనారాయణ, తోటకూర సాయిరామకృష్ణ, యు మీనామాధురిలు అబ్జర్వర్లుగా వ్యవహరించారు. ఈ పరీక్షలకు ఆరు కేంద్రాలలోను 162 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని ఎంఈఓ శివరామకృష్ణయ్య తెలిపారు.

నేడు పంచారామ క్షేత్రం హుండీల లెక్కింపు

సామర్లకోట: కార్తిక మాసాన్ని పురస్కరించుకొని హుండీల ద్వారా ఆలయానికి వచ్చిన ఆదాయం తెలుసుకోవడానికి గురువారం హుండీల లెక్కింపు కార్యక్రమం ఉంటుందని ఈఓ భళ్ల నీలకంఠం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దేవదాయశాఖాధికారుల పర్యవేక్షణలో జరిగే హుండీల లెక్కింపునకు ఉత్సవ కమిటీ సభ్యులు, భక్త సంఘం, దీపారాధన సంఘ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు హాజరు కావాలన్నారు.

అనారోగ్యంతో వీఏఏ మృతి



రాజేష్ (ఫైల్)

కొత్తపల్లి: మండలంలోని పొన్నాడ సచివాలయంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు (వీఏఏ)గా పనిచేస్తున్న వెలిగట్ల రాజేష్ (22) బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. గోర్స గ్రామానికి చెందిన రాజేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆరోగ్యం విషమించడంతో బుధవారం మృతి చెందాడు. రాజేష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని పలువురు అధికారులు, నాయకులు సందర్శించి అంజలి ఘటించారు.

పంచారామ క్షేత్రంలో పూజలు



పూజలు అందుకున్న పంచారామ క్షేత్రంలోని స్వామి వారు

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రంలో బుధవారం స్వామి వారికి పూజలు అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారు జామున కేవలం నీటితో మాత్రమే కుమారా రామభీమేశ్వరస్వామికి అభిషేకాలు చేశారు. బాలాత్రిపుర సుందరి అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. ఆలయంలోని ఉప ఆలయాలోను పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈఓ భళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేమూరి సోమేశ్వరశర్మ, అల్లకి రాజ్‌గోపాల్, సన్నిదిరాజు వెంకన్న, శ్రీకాకుళపు సత్యనారాయణ మూర్తి, వినయ్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఆలయంలో వేంచేసి ఉన్న సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో షష్ఠి ఉత్సవాలు జరుగుతాయని ఆలయ అభిషేక పండితులు వేమూరి సోమేశ్వరశర్మ తెలిపారు.

గ్రామ సింహాల స్వైర విహారం

- గుంపులుగా తిరుగుతూ జనంపై దాడి
- బెంబేలెత్తిపోతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



చంద్రమాంపల్లి మెయిన్ రోడ్డులో మితిమీరిన శునకాలు



తిరుపతి గ్రామంలో వీధుల్లో కుక్కల సంచారం

పెద్దాపురం : గ్రామాల్లో వీధి కుక్కల స్వైర విహారం చేస్తున్నాయి. దారిన పోయే వారిపై దాడికి దిగుతున్నాయి. దీంతో జనం హడలిపోతున్నారు. నియోజకవర్గంలో వీధి కుక్కలు, పిచ్చి కుక్కల బెడదతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలొస్తున్నాయి. ప్రతి రోజూ ఏదో మూల ఎవరో ఒకరు కుక్కకాటుకు గురవుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇందుకు ప్రభుత్వాస్పత్రుల్లో నమోదవుతున్న కేసులే నిదర్శనం.

ఇరవై వేలకు పైగా కుక్కలు

పెద్దాపురం నియోజకవర్గంలోని సామర్లకోట, పెద్దాపురం పట్టణాలతో పాటు రెండు మండలాల్లో వీధి కుక్కల సంచారంతో ప్రజలు బజార్ల వెంట తిరగాలంటేనే భయపడుతున్నారు. పలు గ్రామాల్లో కుక్కలు గుంపులుగా విహారం చేస్తూ పలువురిని గాయపరచడం పరిపాటిగా మారింది. చిన్న పిల్లలు, మహిళలు బజార్లలో వెళ్లాలంటే కర్ర చేతిలో ఉంచుకుని నడవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ద్విచక్రవాహన చోదకులు వెంట పడుతుండడం పరిపాటిగా మారిందని ప్రజలు చెబుతున్నారు. రెండు మండలాల్లోని వివిధ గ్రామాల్లో ఇరవై వేలకు పైగా కుక్కలు వీధుల్లో తిరుగుతున్నాయి. ప్రధానంగా మాంసపు దుకాణాలు, చేపలు అమ్మే దుకాణాల వద్ద ఇవి ఎక్కువగా ఉంటున్నాయి. అక్కడకు వచ్చే జనాలపై ఆకస్మికంగా దాడి చేసి గాయపరుస్తున్నాయి. చీకటి పడితే బయటకు రావడానికి జంకుతున్నారు. చిన్న పిల్లలను సాయంత్రం వేళ బయటకు పంపడం మానేశారు.

కుక్కలను నియంత్రించాలి

నియోజకవర్గంలోని రెండు పట్టణాలు, రెండు మండలాల్లో కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోయింది. పంచాయతీ రాజ్ యాక్ట్ సెక్షన్ 92 ప్రకారం గ్రామాల్లో ప్రజలకు వీధి కుక్కల నుంచి రక్షించాల్సిన బాధ్యత పంచాయతీ పాలకులపై ఉంది. ముందుగానే కుక్కలను పట్టుకుని పశు వైద్యాధికారితో యాంటీ రాబీస్ వ్యాక్సిన్ (ఏఆర్‌వీ) సూది మందు వేయించాలి. కుక్కల సంఖ్య పెరగకుండా ఉండేందుకు వాటికి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించాలి. పెంపుడు కుక్కల యజమానులు పంచాయతీలో లైసెన్సు తీసుకుని, పన్ను కూడా చెల్లించాల్సి ఉంది. కానీ పంచాయతీ పాలకులు మాత్రం కుక్కల సమస్య తమది కాదంటూ చేతులు దులిపేసుకుంటున్నారు. దీంతో రోజు రోజుకూ గ్రామాల్లో కుక్కల సంఖ్య జన సంఖ్యను మించిపోతోందని ప్రజలు చెబుతున్నారు.

ఏడాదిలో 3 వేలు దాటిన బాధితుల సంఖ్య

ప్రస్తుతం ప్రతి ప్రభుత్వాస్పత్రుల్లో కుక్క కాటు మందు అందుబాటులో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కుక్క కాటు మందును ఎప్పటికప్పుడు ఆసుపత్రులకు సరఫరా చేయడంతో నిల్వలు ఉంటున్నాయి. ఏడాది వ్యవధిలో ఒక్క పెద్దాపురం మండలంలో శునక బాధితుల సంఖ్య వెయ్యి దాటిందంటే వీటి తీవ్రత అవగతమవుతోంది. గత జూన్ నుంచి ఇప్పటివరకు (మే నెల వరకు) నియోజకవర్గంలో 3,074 మంది కుక్క కాట్లకు చికిత్స పొందారు. అధికారిక లెక్కలు ఇలా ఉండగా ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందేవారి సంఖ్య కూడా ఎక్కువే. గ్రామాల్లో కుక్కకాటు బాధితుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. అధికారులు స్పందించి, నియంత్రణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఏడాది కాలం (2023 జనవరి నుంచి ఇప్పటివరకు) వివిధ ఆస్పత్రుల్లో నమోదైన కేసులు

పెద్దాపురం	సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)	1,062
సామర్లకోట	సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)	1,291
పులిమేరు	ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)	275
కాండ్రకోట	ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)	255
వేట్లపాలెం	ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)	191
మొత్తం		3,074

అధికారులు చొరవ తీసుకోవాలి



వీధి కుక్కలతో అల్లాడిపోతున్నాం. నా కుమారుడి వయస్సు రెండేళ్లు దాటింది. చేతి మీద కుక్క కరవడంతో పెద్దాపురం సీహెచ్‌సీలో చికిత్స వేయించుకున్నాం. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని, గ్రామాల్లో శునకాలను నియంత్రించాలి.

– నానేపల్లి అమ్మాజీ, గృహిణి, చంద్రమాంపల్లి, పెద్దాపురం మండలం

ఉన్నతాధికారులకు నివేదిస్తాం



గ్రామాల్లో కుక్కలను నియంత్రించాలని ఫిర్యాదులొస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రుల్లో ఏఆర్‌వీ వాక్సిన్ అందుబాటులో ఉంచింది. కుక్కలను నియంత్రించాలని కోరుతూ ఉన్నతాధికారులకు నివేదించాం.

– వరసాల శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, వాలు తిమ్మాపురం పెద్దాపురం మండలం

ఎమ్మెల్సీ ఎన్నికకు 11 పోలింగ్ కేంద్రాలు

- ఓటు హక్కు వినియోగించుకోనున్న 899 మంది ఉపాధ్యాయ ఓటర్లు
- పెద్దాపురం ఆర్డీఓ శ్రీరమణి



ఆర్డీఓ కార్యాలయంలో సిబ్బందికి సామగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డీఓ

పెద్దాపురం: జిల్లాలోని పెద్దాపురం డివిజన్ పరిధిలో 11 పోలింగ్ కేంద్రాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించి పోలింగ్ సిబ్బందికి సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీరమణి మాట్లాడుతూ 11 పోలింగ్ కేంద్రాల పరిధిలో సుమారు 899 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారన్నారు. ఎన్నికల సిబ్బంది నియమావళిని తూచా తప్పకుండా పాటించి సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియకు సహకరించాలన్నారు. డివిజన్‌లో మూడు రూట్లలో సిబ్బందిని తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పీఓ, ఏపీఓ, పోలింగ్ సిబ్బంది తమ సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలని ఆదేశించారు. రూట్–1లో పెద్దాపురం, గండేపల్లి, జగ్గంపేట, ఏలేశ్వరం, రూట్–2లో తుని, తొండంగి, కోటనందూరు, రూట్–3లో కిర్లంపూడి, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్డీఓ తెలిపారు. అనంతరం ఆయా పోలింగ్ కేంద్రాలకు సామగ్రితో సిబ్బందిని బస్సుల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించారు.

ప్రశాంతంగా రైల్వే యూనియన్ల ఎన్నికలు

పోలింగ్ కేంద్రం వద్ద ఆర్‌పీఎఫ్ సిబ్బంది బందోబస్తు



ఓట్ల పోలింగ్‌కు క్యూలో ఉన్న రైల్వే ఉద్యోగులు



రైల్వే ఉద్యోగుల ఓట్లను ఓటరు లిస్టులో పరిశీలిస్తున్న సిబ్బంది

సామర్లకోట: రైల్వే యూనియన్ ఎన్నికలు బుధవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. రైల్వేలో గుర్తింపు కోసం డీఎంఆర్‌కేఎస్, ఐఆర్‌ఎంయూ, ఆర్‌ఎంయూ, ఎస్‌సీఆర్‌ఈఎస్, ఎస్‌సీఆర్‌ఎంయూ ఐదు యూనియన్‌లకు చెందిన ప్రతినిధులు పోటీ చేస్తున్నారు. అయితే రైల్వే ఎంప్లాయీస్ యూనియన్, రైల్వే మజ్దూర్ యూనియన్ల మధ్య మాత్రమే పోటీ జరిగింది. ఎంప్లాయీస్ యూనియన్‌కు రైలు ఇంజన్ గుర్తు, మజ్దూర్ యూనియన్‌కు జెండా గుర్తును కేటాయించారు. ఉదయం 8 గంటల నుంచి ఆర్‌పీఎఫ్ సిబ్బంది బందో బస్తు మధ్య పోలింగ్ ప్రారంభించారు. రైల్వే ఉద్యోగుల గుర్తింపు కార్డు, బూత్ స్లిప్‌లు ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రం వద్దకు అనుమతించారు. రైల్వే ఉద్యోగులు, కార్మికులకు పోలింగ్ అందుబాటులో ఉండేలా రెండు రోజుల పాటు పోలింగ్ ఉంటుంది. అదే విధంగా లోకో పైలెట్ల ఉద్యోగుల కోసం 6న రాజమహేంద్రవరం, విజయవాడలలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన ఉంటుంది. సామర్లకోట యూనియన్ల బ్రాంచికి సంబంధించి సామర్లకోట, పిఠాపురంలోని ఉద్యోగులు ఓట్లు వేయాల్సి ఉంది. సామర్లకోట రైల్వే పరిధిలో 470 మంది, పిఠాపురం రైల్వే పరిధిలో 280 మంది ఉద్యోగులు బుధ, గురు వారాల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని రైల్వే స్టేషన్ మేనేజరు ఎం.రమేష్ తెలిపారు. సామర్లకోట రైల్వే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి సీనియర్ సెక్షన్ ఇంజినీరు, పీవే కార్యాలయం వద్ద పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్‌కు సంబంధించి రాజమహేంద్రవరానికి చెందిన అసిస్టెంట్ డివిజన్ ఇంజనీరు డి.ప్రసాద్, సూపరింటెండెంట్ జ్యోతిర్మయి, హెల్త్ అధికారులు పి.వీరభద్రరావు, పి.రాజబాబులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఆర్పీఎఫ్ఎస్సై ఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

ట్రాఫిక్ జామ్

- సామర్లకోటలో ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నిలిచిపోయిన ట్యాంకరు
- కిలోమీటర్ల పొడవునా నిలిచిన వాహనాలు



ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి మఠం సెంటర్ వరకు బారులుతీరిన వాహనాలు



సామర్లకోట ఫ్లై ఓవర్ బిడ్జి కూడలి ప్రదేశంలో నిలిచిన ఆయిల్ ట్యాంకర్

సామర్లకోట: స్థానిక ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ట్యాంకరు సాంకేతిక లోపంతో నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. ఫ్లైఓవర్‌బ్రిడ్జి నుంచి స్టేషన్ సెంటర్ మీదుగా మఠంసెంటర్ వరకు, పిఠాపురం రోడ్డులో గాంధీచౌక్ వరకు, ఏడీబీ రోడ్డులోని రిలయన్స్ పవర్ ప్లాంట్ వరకు, కాకినాడ రోడ్డులో ముత్యాలమ్మ ఆలయం వరకు, కెనాల్ రోడ్డులో హుస్సేన్‌పురం వరకు వాహనాలు బారులు తీశాయి. కాకినాడ నుంచి వస్తున్న ఆయిల్ ట్యాంకర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వైఎస్సార్ విగ్రహ కూడలి ప్రదేశంలో నిలిచిపోయింది. ట్యాంకరు నిలిచిన విషయం తెలిసిన వెంటనే ట్రాఫిక్ ఎస్సై అడపా గరగారావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది హుటాహుటినా సంఘటన ప్రదేశానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరణకు ప్రయత్నాలు చేశారు. ఉదయం 9.30 నుంచి 12.30 వరకు వాహనాలు నిలిచిపోవడంతో వాహనాల్లో ఉన్న వారికి ఏమి జరిగిందో తెలియక అయోమయానికి గురయ్యారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిపై సింగల్ రోడ్డు కావడంతో ఎదురుగా వచ్చిన వాహనాలతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. నిలిచిపోయిన ఆయిల్ ట్యాంకరును ట్రాఫిక్ ఎస్సై గరగారావు పెద్దాపురం ఏడీబీ రోడ్డులోని పెట్రోల్ బంకు వద్దకు తరలించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు.

అక్రమ కేసులు బనాయిస్తే చూస్తూ ఊరుకోం



సోషల్ మీడియా కార్యకర్తను పరామర్శిస్తున్న దొరబాబు

- వైఎస్సార్ సీపీ క్యాడర్‌కు పార్టీ అండదండలు
- నియోజకవర్గ కో–ఆర్డినేటర్ దవులూరి దొరబాబు

పెద్దాపురం: అధికార దాహంతో వైఎస్సార్ సీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తే సహించేది లేదని వైఎస్సార్ సీపీ పెద్దాపురం నియోజకవర్గ కో–ఆర్డినేటర్ దవులూరి దొరబాబు అన్నారు. ఇటీవల మండలంలోని మర్లావ సోషల్ మీడియా కార్యకర్త పెద్ది సూర్యస్వామిపై కేసు నమోదు చేసిన నేపథ్యంలో బుధవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎవరూ ప్రభుత్వ ఒత్తిళ్లకు భయపడాల్సిన పని లేదన్నారు. తప్పుడు కేసులపై ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని, త్వరలోనే ప్రస్తుత అధికార నాయకులు చేస్తున్న చేష్టలకు తప్పకు మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ మిరియాల రాజా, జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, మండల యూత్ అధ్యక్షులు గోపు మురళి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ, సామర్లకోట మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్ తదితరులు ఉన్నారు.

షష్ఠి ఉత్సవ ఏర్పాట్ల పరిశీలన



గొల్లప్రోలులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్పీ భాస్కరరావు

పిఠాపురం: గొల్లప్రోలు మండలంలోని తాటిపర్తి, ఏకే మల్లవరంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి మహోత్సవాలకు జోరుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ఏర్పాట్లను బుధవారం జిల్లా అడిషనల్ ఎస్పీ భాస్కరరావు పరిశీలించారు. ఈ నెల 7వ తేదీ నుంచి షష్ఠి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలపై కమిటీ సభ్యులకు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట సీఐ శ్రీనివాస్, ఎస్సై రామకృష్ణ ఉన్నారు.

పుష్ప–2 వాల్ పోస్టర్ల చించివేత



పిఠాపురంలో చించేసిన పుష్ప–2 వాల్ పోస్టర్లు

పిఠాపురం: ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ నటించిన పుష్ప–2 సినిమా గురువారం విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఆయా సినిమా థియేటర్ల వద్ద ఏర్పాట్లు పూర్తి చేశారు. సినిమా విడుదల సందర్భంగా సినిమా ప్రదర్శించే థియేటర్ల వివరాలు ప్రేక్షకులకు తెలిసేలా పట్టణమంతా వాల్ పోస్టర్లు అంతికించారు. బుధవారం తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో అతికించిన వాల్ పోస్టర్లను చించేశారు. కొంత కాలంగా మెగా, అల్లుఅర్జున్ ఫ్యాన్స్ మధ్య విభేదాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో వాల్ పోస్టర్లను చించేయడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు అందలేదు.

కాకినాడ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ అధికారులు	
కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజినల్ పంచాయతీ అధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్	9290145126
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227
జిల్లా సహకారశాఖ అధికారి	9100109168
జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు	
సూపరింటెండెంట్	98499 03870, 0884 2302001
సీఎస్ ఆర్‌ఎంవో	98499 03871
డీసీఎస్ ఆర్‌ఎంవో	98499 03871
ఆర్‌ఎంవో	0884 2302003
డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్	0884 2302002
అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)	98499 03873, 0884 2302004
పోలీస్ అవుట్‌పోస్ట్	83329 57924
అత్యవసర విభాగం	0884 2302021
బ్లడ్ బ్యాంక్	0884 2302009
మెడికల్ రికార్డ్స్ సెక్షన్ (ఎంఆర్‌డీ)	0884 2302018

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



ఉప్పాడలో దివ్యాంగులకు బహుమతులు అందిస్తున్న ఎంఈఓ వేణుగోపాల్

కొత్తపల్లి: మండలంలోని ఉప్పాడ భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు వేణుగోపాల్, పైడిరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దివ్యాంగులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వేణుగోపాల్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో దివ్యాంగ పిల్లలకు భవిత సెంటర్ ద్వారా అనేక సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులను చులకన భావంగా చూడకూడదని సూచించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వర్ణ కుమారి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల	0884-2379480
జేఎన్‌టీయూ కళాశాల	0884-23800823
జిల్లా ఉపాధి కార్యాలయం	0884-2373270
ఐటీఐ కళాశాల	0884-2348182
ఏయూ దూరవిద్యాకేంద్ర	0884-2383788
జిల్లా రవాణాశాఖాధికారి	9154294104
జిల్లా విద్యాశాఖాధికారి	9849909104
స్కిల్ డవలప్‌మెంట్ కార్యాలయం	8500885866

బీచ్ రోడ్డుకు మరమ్మతులు



పిఠాపురం–ఉప్పాడ రోడ్డులో గుంతలను పూడుస్తున్న దృశ్యం

సాక్షి ఎఫెక్ట్

కొత్తపల్లి: ఫెంగల్ తుపాను కారణంగా ఇటీవల సముద్రంలో అలలు ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. అలల ఉధృతికి కొత్తపల్లి మండలంలోని ఉప్పాడ బీచ్ రోడ్డు ధ్వంసమైంది. దీనిపై సోమవారం తీరంలో అలజడి–ధ్వంసమైన బీచ్‌రోడ్డు అనే శీర్షికతో 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. బుధవారం ఉప్పాడ–కాకినాడ రోడ్డులో గోతుల పూడ్చివేత పనులు చేపట్టారు.

సినిమాలు



లలితా–1	పుష్ప–2
లలితా–2	జీబ్రా
వీరభద్ర	రణగల్
శోభా	పుష్ప–2
సామర్లకోటలో.....:	
జయలక్ష్మి –1	పుష్ప–2
జయలక్ష్మి–2	పుష్ప–2
విఘ్నేశ్వరా	పుష్ప–2